ఆంధ్రపత్రిక

Regd No M. 1118 సంపుటం 39. సంచిక 151 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO. సోమవారం 1-9-1952 వెల 1 అణా. హాలీ 0-1-2.

కృష్ణాలోయఅభివృద్ధిప్రాజెక్టుకార్యక్రమంపై కేంద్రనీటిసౌకర్యాలశాఖఅధ్వర్యం



ప్రత్యేక ఇంజనీరింగ్ శాఖను ఏర్పాటు చేయాలని ఖోస్లా కమిటీ సూచన

(ఆంధ్రపత్రిక విలేఖరి)

న్యూఢిల్లీ, ఆగస్టు 31 : కృష్ణాలోయ అభివృద్ధినిర్మాణ పథకానికి (కె. వి. డి. స్కీము) అవసరమైన పరిశోధన, నిర్మాణవివరాలను తయారుచేయటానికి వెంటనే ఒక ప్రత్యేక డివిజన్‌ను-ఒక సూపరింటెండింగ్ ఇంజనీర్ ఆధిపత్యం క్రింద నియమించాలని ఖోస్లా సంఘం ప్లానింగ్ శాఖవారికి సిఫారసు చేసినట్లు తెలుస్తున్నది.

ఈ ప్రత్యేక డివిజన్, కేంద్ర నీటి సౌకర్యాలశాఖ క్రిందనే పనిచేస్తూ ఉండాలని కూడా వీరు సూచించారట.

నందికొండ నిర్మాణానికి అవసరమైన పరిశోధనఅంతా హైదరాబాదు ప్రభుత్వం జరిపించిందని పాఠకులకు తెలుసు. ఇక మిగిలినది, మద్రాసు రాష్ట్రంలో ప్రవహించే కాలవ పని ...

ఆంధ్రరాష్ట్ర సత్యాగ్రహం

సెక్రటేరియట్ ముందు ప్రాయోపవేశం

మదరాసు, ఆగస్టు 31 : శ్రీ ... జోసెఫ్ గారు నిన్న సాయంత్రం 6 గంటలకు సేదపానం జరుగుతూ వుండగా సెక్రటేరియట్ ముందు సత్వర ఆంధ్రరాష్ట్ర నిర్మాణంకొరకు ఉపవాసదీక్షను ప్రారంభించారు.

ఈ నెల 20 తేదీనుండి ఉపవాసం చేస్తున్న ప్రత్తి శేషయ్యగారు దీక్షను ఆదేసమయంలో కొబ్బరినీళ్లు తీసుకొని విరమించారు.

...

(2-వ పేజీ చూడుడు)

మన దేశం

...

స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం దేశంలో 16 వేల క్రొత్త తపాలా ఆఫీసులు ఏర్పాటు చేయబడ్డాయి. ... 170,000 టన్నుల ... అవుతోంది.



ప్రభుత్వ తీవ్ర చర్యలకుకూడా జంకక, కోర్టు విచారణను నిబ్బరంతో ఎదుర్కొని, ద్వేషదీక్షను తెలిపే శాస్త్రవిద్యాసాలతో కోర్టు కొట్టులలోకి దిగి వెళ్లుతున్న దక్షిణఆఫ్రికా సత్యాగ్రహులు.

'నందికొండప్రపంచంలోని ఉత్తమ ప్రాజెక్టులలో ఒకటి కాగలదు'

డాక్టర్ కె. యల్. రావుగారి అభిభాషణ

మదరాసు, ఆగస్టు 31 : ప్రాజెక్టులకు వుండవలసిన లక్షణాలను బట్టి చూస్తే ప్రపంచంలోని ఉత్తమ ప్రాజెక్టులలో నందికొండ ఒకటిగా తోస్తున్నదనీ, సమృద్ధిగా జలము, దిట్టమైన పునాది, ఎక్కువ ప్రాంతమునకు ఉపయోగంగా వుండుట ఉత్తమ ప్రాజెక్టుకు వుండవలసిన లక్షణములనీ ఈ మూడు లక్షణాలు నందికొండకు వున్నాయని నిన్న సాయంత్రం టీపాక్‌లోని ఇంజనీర్ల ఇన్‌స్టిట్యూట్‌లో ప్రసంగిస్తూ డిఫెన్సు, సెంట్రల్ వాటర్ వర్క్సు అండ్ నావిగేషన్ కమిషన్ డైరెక్టరు డాక్టర్ కె. యల్. రావుగారు అన్నారు.

కృష్ణానది అభివృద్ధి గురించి పరిశీలించునప్పుడు నందికొండ గురించి ప్రత్యేకంగా శ్రద్ధచూపించవలసివుంటుందని కూడ వారన్నారు.

శ్రీ కె. ఎల్. రావుగారు మాట్లాడుతూ యింకా యిట్లా అన్నారు: మన దేశంలోని నదులలో సంవత్సరంలో ...

రాష్ట్రంలో కృష్ణానదిలో భీమ, తుంగభద్ర వచ్చి కలిసే శిద్దేశ్వరంనుండి నందికొండవరకు లోయగుండా ప్రవహిస్తున్నది. కృష్ణనీటిని పూర్తిగ వినియోగంలోకి తీసుకొనిరావాలన్న కృష్ణ వీాద నాలుగు డాములు శిద్దేశ్వరం, ...

(2-వ పేజీ చూడుడు)

"ముందు నుయ్యి, వెనక గొయ్యి"

మలాన్ ప్రభుత్వ స్థితి: కోర్టుల మందలింపు, ప్రజల ప్రతిఘటన

కేప్‌టౌన్, ఆగస్టు 30: దక్షిణ ఆఫ్రికాలో డాక్టర్ మలాన్ నేషనలిస్టు ప్రభుత్వం పరిస్థితి గొయ్యి, నుయ్యి కాకుండా తయారై పూరుకుంది.

...

(2-వ పేజీ)

కాశ్మీర్ వ్యవహారం:

భారత-పాకిస్థాన్ సమాధాన సాధనకు గ్రాహాం విశ్వప్రయత్నం

రెండవవారం సంప్రతింపులకు సమితి మధ్యవర్తి సన్నాహాలు

మ్యూనిటీప్రాజెక్టులకు ... సహకారావశ్యకత

...

హైడ్రో-ఎలెక్ట్రిక్ ప్రాజెక్టులవల్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి హెచ్చుదల

గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరాచేసే కృషి

న్యూఢిల్లీ, ఆగస్టు 31: ... 1951 ... 24,33,000 కిలోవాట్లు ... 1959 ... 50,39,000 కిలోవాట్లు ...

(2-వ పేజీ చూడుడు)

అమ్మకం పన్ను విధింపు విషయమై కేరళ హైకోర్టు తీర్పు

అపీలులో అవలంబించాల్సిన పద్ధతిపై దక్షిణాదిరాష్ట్రాల మంతనాలు

...

(2-వ పేజీ చూడుడు)

పర్షియా నూనె తగాదా:

బ్రిటన్-అమెరికా జాయింట్ సూచనలకు మొస్సాదిక్ తిరస్కృతి

హెలికాప్టర్ విమానాల వాడకం

...

ఒరిస్సా జమీందారీ చట్టం

...

కృష్ణ-పెన్నార్ స్కీము

...

చర్చిల్-ట్రూమన్ విజ్ఞప్తి పర్షియాప్రధాని పెడచెవి

టెహరాన్, ఆగస్టు 30: పర్షియా నూనె సమస్యా పరిష్కారానికి ఆంగ్లో - అమెరికన్ ప్రభుత్వాలు సూచించిన మార్గం తనకు అంగీకారయోగ్యంగా లేదని, ప్రధాని మొస్సాదిక్ వారు సూచించిన ఆ మార్గాన్ని నేడు తిరస్కరించారు.

...

(2-వ పేజీ చూడుడు)

మంచూరియా సరిహద్దున తీవ్రమైన విమానయుద్ధం

...

బద్వేలు తాలూకా ప్రజల కడగండ్లు

రామకృష్ణ మిషన్ ఔదార్యం

కడప, ఆగస్టు 28: క్షామ పరిస్థితుల వల్ల, అకాలవర్షములవల్లవచ్చిన వరదల వల్ల, ప్రజలనుభవిస్తున్న అవస్థలను చూచేందుకు, స్వామి నిర్వికారానంద, బద్వేలు తాలూకా క్షామ నివారణ సంఘ కార్యదర్శి ...

కడప జిల్లాలో రామకృష్ణ మిషన్ సేవ

పుల్లంపేట పౌరుల కృతజ్ఞతాంజలి

కడపజిల్లా రామకృష్ణ మిషన్ కార్యకర్తలు క్షామబాధితులకు చేసిన సేవకు కృతజ్ఞతాంజలి సమర్పించుటకు, పుల్లంపేట గ్రామంలో క్రితం సోమవారం, యస్. బి. బి. డి. హైస్కూలు ఆవరణలో ... సభ జరుపబడింది. ... 10 వేల మంది సభికులు హాజరైనారు.

భావపల్లిపాడు రులో ... స్కూలు

కడపజిల్లా వ్యవసాయకూలీలసభ

సామర్లకోట వ్యవసాయ పరిశోధకసంస్థ

సువర్ణోత్సవం జరుపుటకు నిర్ణయం

కాకినాడ, ఆగస్టు 29: తూర్పు గోదావరి జిల్లాలో ... సామర్లకోట వ్యవసాయ పరిశోధక సంస్థ, త్వరలో సువర్ణోత్సవం జరుపుకోనున్నది.

ఈ సంస్థ 1902 లో ఏర్పాటైంది. ...

సువర్ణోత్సవం సందర్భంలో, యీ సంస్థ సాధించిన పరిశోధన కృషిని రైతులకు తెలియపరచుటకు ఒక ఎగ్జిబిషన్ కూడా ఏర్పాటు చేయబడుతున్నది. (పి. టి. ఐ.)

1951-52లో ఏలూరు మునిసిపల్ పరిపాలన

ఏలూరు, ఆగస్టు 29: ఈ పురపాలక సంఘం మున్నటి సమావేశంలో ఆమోదించిన 1951-52 పరిపాలనా నివేదికలోని ముఖ్యాంశాలు: ... పట్టణ జనసంఖ్య 87070. ... (స్వ. వి.)

ముల్కీ ఆందోళన

హైదరాబాదు కాంగ్రెసు నాయకుల విమర్శ

హైదరాబాదు, ఆగస్టు 30: "దేశంలోని రాజకీయ జీవితాన్ని విచ్ఛిత్తి చెయ్యడమే పనిగా పెట్టుకున్న వారు ..."

అస్సాంలో నిర్బంధ సామాజిక సేవ

గౌహతి, ఆగస్టు 30: అస్సాంలో ... విద్యార్థులంతా నిర్బంధంగా సామాజిక సేవ చేయాలని ప్రభుత్వం ఉత్తర్వు చేసింది. ... స్వ. వి.

ఈజిప్టులో వ్యవసాయ సంస్కరణల అమలుకు ప్రత్యేక కమిటీ స్థాపన

కార్మిక, కర్షక సమస్యల పరిష్కారానికి కైరో ప్రభుత్వ బహుముఖ కృషి

కైరో, ఆగస్టు 30: ఈజిప్టులో సమగ్రమైన వ్యవసాయ సంస్కరణలను ప్రవేశపెట్టే నిమిత్తం ఈజిప్షన్ ప్రభుత్వం ఒక ముసాయిదా బిల్లును తయారుచేసింది. ఈ సంస్కరణలను క్రియలో పెట్టడానికి వ్యవసాయ, సాంఘిక, ఆర్థిక వ్యవహారాల శాస్త్రనిపుణులతో కూడిన కమిటీ ఒకటి, ... ఏర్పాటు చేయబడుతున్నది.

ఈ ముసాయిదా బిల్లును ఈజిప్షన్ ప్రభుత్వం ... ముందే ఆమోదించింది.

సోషలిస్టు డిమాండ్లు

కోర్టుపనికి ఆటంకం కల్గించిన నేతకు శిక్ష

విజయవాడ, ఆగస్టు 30: ...

ఖైదీల నిరశన వ్రతం

విజయవాడ, ఆగస్టు 30: ...

పుణ్యానికిపోతే పాపం

మాంగళూర్, ఆగస్టు 30.- పుణ్యానికిపోతే పాపం ఎదురైనట్లు, ఈ సాయంత్రం సీతారాం ఆదిగా అనే 28 ఏళ్ల యువకుడు ఆసుపత్రిలో వ్యాధిగ్రస్తుడైవున్న తన స్నేహితుణ్ణి చూచి ఇంటికి బయలుదేరి వెళ్తుండగా ఆసుపత్రి మెట్లమీద కాలుజారి పడ్డాడు; అ పడటంలో పాపం అతనికి తల పగిలి ప్రాణం పోయింది.

మలాన్ ప్రభుత్వ స్థితి

(1 వ పేజీ తరువాయి)

అన్న అనుమానాలు బయలుదేరినాయి. ...

గంగానదిలో వెల్లువ

కాశీ, ఆగస్టు 30: గంగానదిలో వెల్లువ వచ్చి, గడచిన 24 గంటల్లో ...

పర్షియా నూనెతగాదా

(1-వ పేజీ తరువాయి)

... అని డా॥ మొసాదిక్ ఈ ప్రకటనలో స్పష్టంచేశారు.

(2) పర్షియానుంచి నూనె ఎగుమతులు జరిగేందుకుగాను ఆంగ్లో ఇరానియన్ నూనెకంపెనీ ప్రతినిధులను కొందరిని, పర్షియా ప్రతినిధులను కొందరిని వేసి, వీరిచేత అట్టి ఏర్పాట్లు జరిగేందుకు సమాలోచనలు జరిపించాలి.

(3) ఈ పై రెండు అంశాలను పర్షియా ఆమోదించిన పక్షంలో ఈ క్రిందివి జరిగే సావకాశం వుంటుంది: (అ) ప్రస్తుతం న్యాయసమ్మతమైన అంశులద్వారా ఆంగ్లో ఇరానియన్ కంపెనీ వినుదల కొరకుండా చూస్తున్న నూనెలో 20, 30 మిలియన్ల డాలర్లకు గల నూనెను విడుదల చేస్తుంది. (ఆ) పర్షియాకు కావలసిన వస్తువులమీద, పర్షియా శాలూకు స్టెర్లింగు నిల్వలమీద విధించిన నిర్బంధాలను, నిషేధాలను బ్రిటన్ కొంత సడలిస్తుంది. (ఇ) అమెరికా ప్రభుత్వం వెంటనే పర్షియాకు 10 మిలియన్ల డాలర్లదాకా సహాయం చేస్తుంది.

రాష్ట్ర సత్యాగ్రహం

(1-వ పేజీ తరువాయి)

... 21 వ తేదీ నుండి 30 వ తేదీ వరకు మొత్తం 10 దినములు ...

వయోజన విద్యా ప్రచారోద్యమాన్ని ప్రజాఉద్యమంగా చేయాలి

ఇందుకు ప్రభుత్వం సర్వవిధాలా సహాయపడునని విద్యామంత్రి హామీ

పటమటలో ఆంధ్రమండల గ్రంథాలయాల అధ్యక్ష, కార్యదర్శుల సమావేశం

[ఆంధ్రపత్రిక విలేఖరి]

విజయవాడ, ఆగస్టు 30: ఈ ఉదయం పటమటలోని సర్వోత్తమ భవనంలో ...

"... విజ్ఞప్తి చేయుచున్నాను."

జయభారత్ ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్

జయభారత్ ఇన్సూరెన్సు కంపెనీకి 1951 వ సంవత్సరమున అగ్ని శాఖలో రు 34,57,000 లు, ... రు 4,35,000 లు, ... రు 4,67,000 లు, ... రు 1,36,000 లు నికర ప్రీమియము రాబడి కలిగినది. ...

... రు. 76,86,000 లకు 2827 ... రు. 2,64,33,000 ... రు. 12,66,000 లు. ... రు. 101,000 లు. ... రు. 27,19,000 లు ఉన్నది.

... రు. 2,15,000 ... రు 1460000 ... రు. 5,58,000 ...

నందికొండ ప్రాజెక్టు

(1-వ పేజీ తరువాయి)

... 77 కోట్లు ఖర్చు అంచనా వేయబడింది. ...

నందికొండ ప్రాజెక్టు

... ప్లానింగ్ కమిషనుకు కృష్ణా, గోదావరి నదులు ఆలవాలంగా కలిగివున్నాయని ... అన్నారు.

విద్యుచ్ఛక్తి ఉత్పత్తి

(1 వ పేజీ తరువాయి)

... ఒరిస్సా, పంజాబు, ప. బెంగాలు ... నిర్మించడం ఆరంభించాయి. ...

దక్షిణాది రాష్ట్రాల మంతనాలు

[1 వ పేజీ తరువాయి]

...

సవరణ

ఆగస్టు 31 ఆదివారం "ఆంధ్రపత్రిక" 2 వ పేజీలో ... అని చదువుకొనవలెను.

తెనాలి లూకా ఉపాధ్యాయుల సభ

సెంట్రల్ పెన్షన్ స్కీమ్ను అమలుజరపాలని విజ్ఞప్తి

తెనాలి, ఆగ 28: తెనాలి తాలూకా ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయుల సభ ఈ సోమవారం హైస్కూలులో జరిగినది. మదరాసు ఉపాధ్యాయ ప్రతినిధి శ్రీ శంకరరావు గారు సభను ప్రారంభించుచూ, ఉపాధ్యాయులు ప్రభుత్వ పరిపాలనలో బాధ్యతలు కల్పించిన ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకును మాధ్యమిక పాఠశాలలలో మూడు సంవత్సరముల అనుభవము గల ఉపాధ్యాయులకును, ఓటు హక్కు ఉన్నదని చెప్పినారు. ఉపాధ్యాయుల సమస్యలను గురించి మాట్లాడుచూ సెంట్రల్ పెన్షన్ స్కీమ్ అమలుజరుపవలెనని ఉద్యోగ కాలపరిమితి 55 నుండి 60 సంవత్సరములకు పెంచవలెనని ఒకే రీతిని ఉపాధ్యాయులకు స్కేలు నిర్ణయించవలెనని చెప్పినారు.

వివిధ సంస్థల క్రింద ఉపాధ్యాయుడు పనిచేసిన కాలమును గురించి, సెంట్రల్ పెన్షన్ స్కీమ్ను, సెలవు ఏర్పాట్లను అమలుజరుపవలెనని, ఉపాధ్యాయుల పిల్లలకు ఉన్నత పాఠశాలలో ఉచిత విద్య, వైద్య సౌకర్యములను కలిగించవలెనని తీర్మానించారు. తొలగింపబడిన సెకండరీ గ్రేడు ఉపాధ్యాయులకు తిరిగి ఉద్యోగములు కల్పించాలని హిందీ పండితులను తొలగించవలదని గుంటూరు జిల్లా బోర్డువారిని అరించుటకు నిర్ణయించారు.

ఎన్. జి. ఓ. లకు ప్రత్యేక భత్యం

తూర్పుకృష్ణాజిల్లానేరపుం కోరిక

ప. గోదావరిజిల్లా రైల్వే ప్రయాణీకులసభ

శృంగవృక్షం భీమవరం చార్జి తగ్గించాలని విజ్ఞప్తి

భీమవరం, ఆగస్టు 28: ప. గోదావరిజిల్లా రైల్వే ప్రయాణీకుల సభ మొన్న ఆదివారం ... యొక్క శ్రీ బి. రామారావుగారి ఆఫీసులో వారి అధ్యక్షతన జరిగింది. ... జిల్లా రైల్వే జనరల్ మేనేజరును తదితర అధికారులను కలుసుకొనుటకు ... బి. రామారావు, అల్లూరి రామరాజుగార్లను సభవారు కోరారు. స్వ. వి.

విశాఖపట్టణం మధ్యతరగతి ఉద్యోగస్థుల కోర్కెలు

విశాఖపట్టణం, ఆగస్టు 25: విశాఖపట్టణం మధ్యతరగతి ఉద్యోగస్థుల సహాయార్థం యూనివర్శిటీ కోర్సుల ... వేటు విద్యార్థులకు ఎగ్జామినేషన్ ఫీజు 50 నుంచి 25 రూ. లకు తగ్గించాలని విశ్వవిద్యాలయాధికారులను కోరుతూ తీర్మానించారు.

కేంద్రవేతన నిర్ణాయక సంఘం సిఫార్సులను, మదరాసు ప్రభుత్వం అమలుజరుపుటకు ... కొత్త కార్యవర్గమునకు యస్. గోరి పతిరావు (అధ్యక్షుడు) ... (ఉపాధ్యక్షుడు) ఆర్. నరసింహమూర్తి (ప్రధాన కార్యదర్శి) పి. గోపాలకృష్ణయ్య (సహాయ కార్యదర్శి) జె. వి. రామనారాయణ (కోశాధిపతి) గారలను మరి 10 మంది సభ్యులను ఎన్నుకొన్నారు.

చిత్తూరులో మంచినీటి సరఫరా అభివృద్ధి

చీఫ్ ఇంజనీరుచే జలాధారముల పరిశీలన

చిత్తూరు, ఆగస్టు 28: మదరాసు పబ్లిక్ హెల్తు చీఫ్ ఇంజనీరు శ్రీ ఎం. ఎస్. తిరుమలఅయ్యంగారు సానిటరీ ఇంజనీరు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు గార్లతో కలిసి నిన్న ఇక్కడికి వచ్చారు. పట్టణమునకు మంచినీటి సరఫరా చేయుటకు ఆధారముల నన్నిటిని తనిఖీ చేశారు.

ఆంధ్ర సైంటిఫిక్ కంపెనీ చౌకధర డిపో

తిరుపతిలో బియ్యానికి ఇబ్బంది

దరిశి, పొదిలి తాలూకాలలో క్షామపరిస్థితులు

నివారణకు సానికొమ్ము కాశిరెడ్డిగారి సూచనలు

దరిశి, ఆగస్టు 27: ఈ నియోజకవర్గ శాసనసభ్యులు సానికొమ్ము కాశిరెడ్డిగారు ఈ 12 నుంచి 21 వరకూ దరిశి, పొదిలి తాలూకాలలో పర్యటన చేశారు. ఇక్కడి ప్రజలు క్షామ పరిస్థితులతో బాధపడుతున్నారనీ, పశువులకు కూడా గ్రాసం లేదని వారు ఒక ప్రకటన చేశారు. ఈ పరిస్థితులను కొంతవరకైనా నివారించటానికి ప్రభుత్వం వెంటనే ఈ క్రింది పనులు చేయాలని వారా ప్రకటనలో సూచించారు: ముఖ్యమైన ప్రతి గ్రామంలో వెంటనే గంజికేంద్రం తెరవాలి. భూములు లేని వ్యవసాయ కూలీలకు ఇండ్లు, తోటలపై అప్పు లివ్వాలి. దరిశి తాలూకాలో పర్వ కొని భూముల పై కూడా అప్పు లివ్వాలి. పొదిలి తాలూకాలో మంజూరు అయి బట్వాడా కాని 4 లక్షలను వెంటనే బట్వాడా చేయాలి.

ఈ రెండు తాలూకాలలో ఎప్టిమేట్లు మంజూరు అయిన 33 సెరువుల పనులు వెంటనే ప్రారంభించాలి. ... ప్రతి ముఖ్యమైన గ్రామంలో చౌక డిపో వెంటనే తెరిపించాలి.

కనిగిరి, ఉదయగిరి తాలూకాలలో కరువు

కనిగిరి, ఆగస్టు 27: నెల్లూరు జిల్లా దరిశి, పొదిలి, కనిగిరి, ఉదయగిరి తాలూకాలు కరువు నుండి అవుతున్నాయని శాసనసభ్యుడు జి. యెల్ల మందా రెడ్డిగారు వ్రాశారు. ఈ అన్ని తాలూకాలను కరువు ప్రాంతాలుగా ప్రకటించాలనీ, కుటుంబానికి రూ. 50/-లు చొప్పున అయినా జీవనభృతి ఋణాలు ఇవ్వాలనీ మొదలైన సూచనలు చేశారు. ఆంధ్రప్రజ ఈ తాలూకాల క్షామనివారణ కమిటీలకు బట్టలు, మైకము, ధాన్యమునుపంపి తోడ్పడాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

మార్కాపురం తాలూకా పరిస్థితి

మార్కాపురం, ఆగస్టు 27:— ఈ తాలూకా అంతా క్షామానికి గురి అయి ప్రజలు బాధపడుతున్నారని తాలూకా కాంగ్రెసు కార్యదర్శి ఓ. వి. రమణయ్యగారు వ్రాశారు. కరువు పనులు ప్రారంభించటం, గంజి కేంద్రాలు ఏర్పాటుచేసి వయోభేదం పరిగణించకుండా గంజి ఇవ్వటం, ఘరానా మనుష్యుల హామీపై ధన, ధాన్య రూపాలలో అప్పులు ఇప్పించటం, వైద్యసహాయం ఏర్పాటు చేయటం వెంటనే జరగాలని వారు సూచిస్తున్నారు.

చంద్రగిరి తాలూకాలో ప్రజల ఇబ్బందులు

తిరుపతి, ఆగస్టు 27: చంద్రగిరి తాలూకా కాంగ్రెస్ కార్యవర్గం 23-న కామవరం కోట్ల పేటలో ... పి. స్వామి రెడ్డిగారి అధ్యక్షతన సమావేశమైనారు. ... గంజి కేంద్రాలు ఏర్పాటు చేయాలనీ, జీవనభృతి ఋణాలు ఇవ్వాలనీ మొదలైన తీర్మానాలు చేశారు.

కంభం తాలూకా రైతుల ఆకలియాత్ర

కంభం, ఆగస్టు 28: ఈ తాలూకా కమ్యూనిస్టుపార్టీ, రైతుసంఘాల యాజమాన్యమున నిన్న సుమారు 2000 మంది ఆకలి యాత్రగ బయలుదేరి తాలూకా కచ్చేరి చేరారు.

'మద్యనిషేధం తొలగించాలని కోరరాదు'

మంత్రి శంకరరెడ్డిగారి ప్రసంగం

ఆదోని, ఆగస్టు 29: మంత్రులు డి. సంజీవయ్య, యస్. శంకరరెడ్డిగార్లు నిన్న ఇక్కడికి వచ్చారు. జిల్లా, పట్టణ కాంగ్రెసు, సంఘాలవారు పురప్రముఖులు పలువురు వారికి స్టేషనులో స్వాగతమిచ్చారు.

తరువాత రహదారి బంగాళాలో మంత్రులను దర్శించుటకు పౌరులనేకులు వచ్చారు. పట్టణ కాంగ్రెసు తరఫున మంత్రులకు చేరి ఒక సన్మానపత్రము సమర్పించారు. సంజీవయ్యగారు సమాధానమిస్తూ కాంగ్రెసు సంస్థను బలపరచవలసిన ఆవశ్యకతను, వక్కాణించారు. శంకరరెడ్డిగారు దేశాభ్యుదయానికి ప్రభుత్వ ప్రణాళికలు కొనసాగుటకు కనీసము యింకను ఏండ్లు కావలెనన్నారు. మద్యనిషేధమును కొనసాగించుటకు చట్టమును యింకను కఠినతరము చేయవలసిందని కొందరు సలహా యిచ్చారనీ ...

తరువాత వై. గాదిలింగన గౌడు గారు మంత్రులకు అల్పాహారవిందు చేశారు. హెచ్. రామలింగారెడ్డి, రాయప్ప, టి. మల్లయ్యగార్లు మంత్రులతో వచ్చారు. (స్వ. వి.)

పురపాలక సంఘ సన్మానము

ఈ దినం ఉదయం మునిసిపాలిటీ వారు మంత్రు లిరువురికీ చేరి స్వాగతపత్రము సమర్పించారు. ... సుబ్బయ్యగారు వాటిని చదివారు. మంత్రులు సమాధానమిస్తూ, హరిజన సేవలోను, స్థానిక వ్యవస్థల అభివృద్ధికి కృషిచేయవలెనని సహకరిస్తామన్నారు.

హెచ్. సత్యనారాయణరావుగారు వందనాలర్పించారు.

తరువాతి మంత్రులు హరిజన వసతి గృహమును దర్శించారు. ... మధ్యాహ్నం సంజీవయ్యగారు నూతనముగా నిర్మించిన కృష్ణదేవరాయనగరమును దర్శించారు. సాయంత్రం మదరాసు బయలుదేరారు.

ఏకాంబరకుప్పంలో ఇద్దరు స్త్రీల అరెస్టు

నగిరి, ఆగస్టు 29: ఏకాంబరకుప్పం గ్రామంలో పట్టమ్మ, కణ్ణమ్మ అను ఇద్దరు స్త్రీలు ఇంటిలో పట్టపగలు సారా తయారు చేయుచుండగా, నగిరి పోలీస్ సబ్ ఇన్స్పెక్టరు శ్రీ ఏ. సుబ్రహ్మణ్యంగారు, కానిస్టేబుల్ శ్రీ అబ్దుల్ సత్తారుగార్లు పట్టుకొన్నారు. సారా 12 డ్రాములు, సారా పూట 6 గాలన్లు, వాటి పరికరాలు స్వాధీనపరచుకొన్నారు.

రాయదుర్గం కొండల్లో సారా బట్టీలు

40 గ్యాలన్ల స్వాధీనం ఇద్దరి అరెస్టు

రాయదుర్గం, ఆగస్టు 26: ఈ రాయదుర్గం కొండల్లో నిన్న సాయంత్రం సబ్ ఇన్స్పెక్టరు సంజీవరావుగారు ... 40 గ్యాలన్ల బెల్లపుసారాయి స్వాధీనపరచుకొని ... ఇంకా ఇంకొక బట్టీసారాయి ఎవ్వరూ పట్టుబడలేదు. (స్వ. వి.)

కొడవలూర్లో భూముల తగాదా

బందరు సారస్వత మండలి వార్షికోత్సవం

సాహిత్యసేవకులకు చింతా దీక్షితులుగారి సలహా

బందరు, ఆగస్టు 25: స్థానిక సారస్వత మండలి 21 వ వార్షికోత్సవము బందరు ప్రధమందిరమున నిన్న సాయంకాలము సాహితీసమితి ప్రముఖ సభ్యులు కళాప్రపూర్ణ శ్రీ చింతా దీక్షితులుగారి అధ్యక్షతన జరిగినది.

మండలి ఉపాధ్యక్షులు శ్రీ కాకాని నరసింహారావుగారు అధ్యక్షులకుపహారము సమర్పించారు. కార్యదర్శి శ్రీ ... నరసింహారావుగారు వేదికలో మండలి గత సంవత్సరము నిర్వహించిన కార్యక్రమమును గూర్చి వివరించారు.

శ్రీ తల్లావఝుల శివశంకరస్వామి గారు ... కవితా ప్రాశస్త్యమును గూర్చి ఉపన్యసిస్తూ ... కొన్ని ఘట్టములను వినిపించారు.

అధ్యక్షులు మాట్లాడుతూ, బందరు ప్రాముఖ్యమును గూర్చి ముఖ్యముగా సాహిత్యరంగమున అపార కృషిని గూర్చి ప్రస్తావించి, ... సహాయ కార్యదర్శి శ్రీ వి. ఎస్. అవధానిగారి వందనములతో సభ ముగిసినది.

తెనాలి కిసాన్ మజ్దూర్ ప్రజా పార్టీ

తెనాలి, ఆగస్టు 27: స్థానిక కిసాన్ మజ్దూర్ ప్రజాపార్టీ కార్యకర్తల సమావేశం ఒకటి నిన్న మద్దూరి కామేశ్వర రావుగారి అధ్యక్షతను జరిగింది. నీలం రాఘవయ్య, నిశ్శంకరు బ్బారావుగార్లు పార్టీ ఆశయాలను గురించి ప్రసంగించారు, మునిసిపల్ ఎన్నికలలో కాంగ్రెసేతర పార్టీల సహకారంతో పోటీ చేయాలని తీర్మానించారు. ఆంధ్రరాష్ట్రం ఏర్పాటు చేయాలనీ, స్వామి సీతారాం సత్యాగ్రహం విజయం పొందాలనీ, చౌక డిపోలు ఎక్కువగా స్థాపించాలనీ, రైతు పేయర్ల సంఘం నెలకొల్పాలనీ కూడా తీర్మానించారు.

తర్వాత, నీలం రాఘవయ్యగారు అధ్యక్షుడుగ, మద్దూరి కామేశ్వర రావుగారు కార్యదర్శిగా, నిశ్శంక శంకర రావుగారు సంయుక్త కార్యదర్శిగ కార్యవర్గము నెన్నుకొన్నారు. (స్వ. వి.)

యజమానిని పొట్టన పెట్టుకొన్న దుప్పి

ప్రొద్దుటూరు, ఆగస్టు 29: ... ఒక గ్రామంలో ఒక మహమ్మదీయ యువకుడు ప్రేమతో పెంచుతున్న దుప్పి ఇటీవల ఒకనాడు హఠాత్తుగా యజమానిని పొడిచింది. ... (స్వ. వి.)

యానాంనుంచి దొంగతనంగా సరుకు రవాణా

మార్టేరు, ఆగస్టు 28: ఇటీవల ఫ్రెంచి యానాం ప్రభుత్వం 800 యాపాయల విలువగల 76 గోనె సంచుల నల్ల పెన్సిళ్లు ... గారు పట్టుకొని సరుకు స్వాధీనం చేసుకున్నారు. దర్యాప్తు జరుగుతున్నది.

జడ్జీల నియామకం

మదరాసు, ఆగస్టు 29. రెండవ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటు శ్రీ పి. వి. కృష్ణ మూర్తినాయుడు గారు రామనాథపురం (మధురయందు) రెండవ అడిషనల్ సబ్ జడ్జిగా మార్చబడ్డారు.

జర్మనీ భవిష్యత్తు

రష్యా సూచనలకు పశ్చిమరాజ్యాల తిరస్కృతి

లండన్, ఆగస్టు 30: జర్మనీ భవిష్యత్తును విచారించేందుకు అగ్రరాజ్య సమావేశం జరగాలని రష్యా చేసిన ప్రతిపాదనను తిరస్కరించటానికే పశ్చిమ అగ్రరాజ్యత్రయం నిర్ణయించినట్లు సమ్యక్‌గా తెలుస్తున్నది. రష్యా ప్రతిపాదనలకు సమాధానం తయారుచేసేపని వచ్చే వారం లండన్లో ప్రారంభమౌతుంది.

పశ్చిమ జర్మనీ ప్రభుత్వం, పశ్చిమ రాజ్యాలతో ఏకీభవిస్తున్నట్లు బాన్ ప్రభుత్వ ప్రతినిధి ఒకరు నిన్న ప్రకటించారు.

ఫ్రెంచి ఇండియా సరిహద్దున కట్టుదిట్టాలు

కడలూరు, ఆగస్టు 30: ఫ్రెంచి ఇండియా సరిహద్దు పొడుగునా ఇండియన్ యూనియన్ పోలీసు బలగం బలపరుపబడింది. కొందరికులు ఏనాటి ప్రతిక్రియలకూ దిగకుండా నాము కొవడానికే వారు శ్రద్ధగా గస్తీ కాస్తున్నారు.

ఆడపంది అఘాయిత్యం

కలకత్తా, ఆగస్టు 29: ఏనో ఘాతుక మృగం అజ్ఞాతంగా తిరుగు లాడుతూ వున్నదన్న బెదరు బాగా పుట్టించి, ఒక సంవత్సరంగా రాజఘాట్‌లోని కొండదికుల క్యాంపులో సడీ చప్పుడూ లేకుండా నానాబాధ కలిగిస్తూ, అధికారులను అంతు తెలియని అయోమయంలో పెట్టి వారిపాలిటికి పెద్ద తలనొప్పిగా పరిణమించిన అపరమ రహస్యం కొస్తా, ఇవాళ బయటపడి పోయింది. ఇంతా చేస్తే అది ఒక ఆడపంది. ...

స్త్రీలకు హిందీ విశారద విద్యాలయం

మదరాసు, ఆగస్టు 30: హిందీ చదువును స్త్రీలలో ప్రోత్సహించే నిమిత్తం సెప్టెంబరు 10 వ తేదీ నుండి ఒక సంవత్సరంపాటు త్యాగరాయనగర్‌లో ప్రత్యేకంగ హిందీవిద్యాలయమును నడుపుటకు నిశ్చయించబడినది. దక్షిణభారత హిందీప్రచార సభ ... శ్రీ ఎస్. ఆర్. శాస్త్రిగారు తెలుపుతున్నారు.

సి. జి. మీనన్ దంపతులపై సింగపూర్ వారంటు

మదరాసు, ఆగస్టు 29: ...

క్రీడారంగం:

హాంప్‌షైర్‌తో ఇండియాజట్టు ఆట

బౌర్నెమౌత్, ఆగస్టు 30: హాంప్‌షైర్ క్రికెట్ జట్టు - భారతీయ క్రికెట్ జట్టు ఆట నేడిక్కడ ప్రారంభమైంది. ఆట మూడు రోజులు జరుగుతుంది. హాంప్‌షైర్ జట్టు మొదటి ఇన్నింగ్సులో 256 పరుగులు చేసింది. మొదటిరోజు ఆట ముగిసే సమయానికి ఇండియా జట్టు రెండు వికెట్ల నష్టానికి 25 పరుగులు చేసింది. పంకజ్ రాయ్, అధికారి అవుటైనారు. గయిక్వాడ్ (15) మంత్రి (8) బాటు చేస్తున్నారు.

ప్రపంచ వాలీబాల్ ఛాంపియన్ షిప్

మాస్కోలో జరుగుతున్న ప్రపంచ వాలీబాల్ ఛాంపియన్ షిప్పులో రష్యా స్త్రీ, పురుష జట్లు ఫైనల్సులో నెగ్గి ప్రపంచ వాలీబాల్ ఛాంపియన్ షిప్పు బిరుదులను పొందినవి.

గుంటూరు క్రికెట్

గుంటూరు, ఆగస్టు 28: స్థానిక రిక్రియేషన్ క్లబ్బువారు జిల్లా జడ్జి ... 11 కు డి. యస్. పి. 11 కు (క్రికెటు పోటీ జరిగింది. ... 108 పరుగులు జడ్జి 11 కు 98 పరుగులు చేశారు.

రేడియో

మంగళవారం సెప్టెంబరు 2

9 ఆంగ్లమున వా॥, 9-15 విశ్వవిద్యాలయాల కార్యక్రమం.

మద్రాసు (ఎ)

ఉ॥ 7 స్వాగతం. 7-15 తమిళవార్తలు, 7-30 టి. కె. రంగనాథన్ (గాత్రం), 8 ఆంగ్లమున వా॥.

మ॥ 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు (తమిళం), 1 మహిళా మండలి, 1-30 గీతమంజరి (రి), 1 40 హిందీలో వా॥, 1-50 గానమంజరి (రి) 2 తమిళమున వార్తలు 2-10 మద్రాసు (బి) వలె 2-30 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు (తమిళం) 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు (తమిళం) 4-30 పాశ్చాత్య సంగీతం (రి).

సా॥ 5-30 ఎస్. రాజం వగైరా బృందం 6 ఆంగ్లమున వార్తలు 6-10 స్థానిక ప్రకటనలు, వాతావరణం, వాణిజ్య వార్తలు 6-20 మధుర ఎస్. వైద్యనాథన్ 7 ఎన్. సి. వసంతకోకిలం 7-15 తమిళమున వార్తలు 7-30 ... (ప్రసంగం) 7-45 మాయవరం ఎస్. రాజం (గాత్రం) 9 ఆంగ్లమున వార్తలు 9-15 హిందీపాఠము 9 30 మద్రాసు (బి) వలె 10 వాద్యసంగీతం (రి).

మద్రాసు (బి)

ఉ॥ 7 తెలుగున వార్తలు 7 15 ఉదయగానము (రి) 7-30 మద్రాసు (ఎ) వలె

మ॥ 12 కార్మికుల కార్యక్రమం 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు 1 గీతమాలిక (రి) 1-30 ఆంగ్లమున వార్తలు 1-40 గీతమంజరి (రి) 1-50 తెలుగున వార్తలు 2 పాఠంగి విలయ విద్యాంసులు 2-15 ... పాఠశాలా విద్యార్థులకు 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు ...

హైదరాబాదు

ఉ॥ 7 తెలుగు వార్తలు 7-15 ...

ఏలూరు మునిసిపాలిటీ టెండరు నోటీసు

కౌంటర్ వెయిట్, వెయిట్

అల్యూమినా 17/18% ఎ 1208-½% యుసుము కలిగి, సప్లయి చేయుటకు సీలు వేసిన టెండర్లు తే 17-9-1952 ది వారకు ఏలూరు మునిసిపల్ కమిషనరు గారిచే దాఖలు చేసికొనబడును. టెండర్లు నిర్ణయించిన ఫారములో నుంచవలెను. ఈ ఫారములు, ఫారము 1 కి రు. 1/- వంతున మునిసిపల్ ఖజానాలో చెల్లించి పొందవచ్చును. ప్రతి టెండరు వెంట బయానా సొమ్ముగా రు. 225/- చెల్లించిన రశీదు జతపర్చి యుంపవలెను.

మహమ్మద్ మెహదీ హసన్,
మునిసిపల్ ఆఫీసు, ఏలూరు. } కమిషనర్. 28-8-1952.

దక్షిణ రైల్వే

టెండరు నోటీసు

రైల్వే గేయిను షాపులవద్ద పెరకులను తోలుట, నిర్వహించుట మొదలైన ఏర్పాట్లు.

దిగువ గేయిన్ షాపులవద్ద 1-10-52 నుండి ... [illegible]

1. మ్యాంగలోరు ... [illegible]
2. ... [illegible]
3. ... [illegible] I & II
4. ... [illegible]
5. ... [illegible]
6. పోదనూరు జంక్షన్
7. ... [illegible]
8. ... [illegible]
9. ... [illegible]
10. ... [illegible]
11. ... [illegible]

[illegible]

కం ట్రోలర్,
(గేయిన్ షాప్సు)
కంట్రోలర్ ఆఫ్ స్టోర్స్ (గేయిన్ షాప్సు) వారి ఆఫీసు,
మద్రాసు బీచ్ ... [illegible]
...-1952. మద్రాసు-1.

గుంటూరు పురపాలక సంఘ ఎన్నికలు

ఓటర్ల జాబితాల ప్రకటన

గుంటూరు, ఆగస్టు 27: ప్రభుత్వం వారు అదివరకటి కౌన్సిల్ మార్చి 27వ తేదీన వార్డుల పునర్విభజన విషయమై చేసిన తీర్మానాన్ని ఆమోదిస్తూ, జూలై 16వ తేదీన గెజెట్ లో ప్రకటించిన వార్డుల ప్రకారం, కమీషనర్ అంకన్నగారు మొన్న సాయంకాలం ఓటర్ల జాబితా ప్రకటించారు.

పురపాలక సంఘంలో ... పక్షముల దృష్టి వార్డుల పునర్విభజనపై కేంద్రీకరింపబడి ఉంది. మార్చి 27వ తేదీన 11 మంది సభ్యులు మాత్రమే హాజరైన సమావేశంలో వార్డుల పునర్విభజన తీర్మానం చేయబడుటచేత ఆ తీర్మానం అక్రమమని మరల చర్చించడం అవసరమని ఒక పక్షంవారు రిక్విజషన్ నోటీసు యిచ్చి ఆందోళన చేసిన ఫలితంగా జూన్ 18వ తేదీన యీ విషయం మరల చర్చించి తీర్మానించుటకు ఏకగ్రీవంగా అంగీకరింపబడింది. పిమ్మట ఆగస్టు 18వ తేదీన కొత్త చైర్మన్ పసింపల్లి నరసింహారావుగారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో వార్డుల విభజన పునఃపరిశీలన జరిపి, మరో తీర్మానం ఆమోదింపబడింది.

నరసింహారావుగారు యీ విషయాలు యాకిస్తూ, స్థానిక స్వపరిపాలనమంత్రికి, స్థానిక సంస్థల ఇన్స్పెక్టరుగారికి విన్నవించినట్లు ప్రభుత్వంవారు విషయం ఆలోచిస్తున్నట్లు తెలియవచ్చింది.

ఎన్నికల్లో పోటీ లేకుండా చేయుటకు ప్రయత్నం

[illegible]

... తరఫున కార్యదర్శి బాలకోటయ్య, సభ్యులు ... యితర ప్రముఖులు ... రామలింగయ్య, ... రాష్ట్రీయ స్వయంసేవక సంఘ సభ్యులు ఉన్నారు. రాష్ట్రీయ స్వయం సేవక సంఘ అభిమానుల ఎన్నికలలో పోటీ చేయదలచినట్లు వెల్లడించారు.

పట్టణ ప్రగోభివృద్ధికి కృషి చేయుటే ప్రధాన లక్ష్యంగా పెట్టుకొని, ఒక కనీస ప్రణాళికను తయారు చేసి, పార్టీలలో నిమిత్తం లేకుండా, ఆ ప్రణాళికను ఆమోదించిన వ్యక్తుల్ని అభ్యర్థులుగా నిలబెట్టు విషయం చర్చించారు. ... [illegible] ... చర్చింపబడి నిర్ణయం జరుగుతుందని తెలిపారు. మున్ముందు 2, 3 వందలమంది పాల్గొనుటకు వీలుగా 29వ తేదీ మరొక సమావేశం జరుపవలసిందిగా ఆ సభ ప్రముఖులు ... [illegible] (స్వ. వి.)

విజయవాడ పురపాలక సంఘం

టౌన్ ప్లానింగు కమిటీ ఏర్పాటు

(స్వకీయ విలేఖరి)

విజయవాడ, ఆగస్టు 28: విజయవాడ పురపాలకసంఘ సమావేశము నిన్న సాయంత్రము డాక్టర్ టి. శేష్టయ్య అధ్యక్షత ... రావుగారి అధ్యక్షతన సమావేశమయి ఆంధ్ర విశ్వవిద్యాలయానికి రూ. 1116/-, రాజుకృష్ణ గాంధర్వ విద్యాలయానికి (విజయవాడ) రూ. 1116/-, గోదావరి రీజియన్ ఇంటర్ డిస్ట్రిక్టు ఎథ్లెటిక్ అసోసియేషనుకు రూ. 100 విరాళములు యిచ్చారు.

శ్రీ ... ఎం. ఎల్. ఎ., పెదర్ల వెంకటరత్నం, ... ఎస్. డి. ఓ. గార్లతో కూడిన ఒక టౌన్ ప్లానింగు కమిటీని ఏర్పరిచారు.

[illegible] ... నిర్మించుటకు రివ్యూ ఎస్టిమేటు (రూ. 15,000), ... ఒక ప్రాథమిక పాఠశాలను ఏర్పాటు చేయుటకు, ... [illegible] ... ఏర్పాటు చేయుటకు ఎస్టిమేట్లు మంజూరు చేశారు.

విజయవాడ మున్సిపల్ ఎన్నికల కార్యక్రమం

ఎన్నికల నోటీసు ప్రకటన ఆగస్టు 28 తేది నామినేషన్ల స్వీకారం, సెప్టెంబరు 5, 6, 9 తేదీలు నామినేషన్ల ప్రకటన అభ్యంతరాల పరిశీలన సెప్టెంబరు 13, ఉపసంహరణ సెప్టెంబరు 17, పోలింగు అక్టోబరు 6, ఓట్ల లెక్కింపు అక్టోబరు 7.

భీమవరం

ఈ పురపాలకసంఘ ఎన్నికలకు యీ క్రింది కార్యక్రమం నిర్ణయింపబడింది. ... [illegible]

... నామినేషన్ల ప్రకటన సెప్టెంబరు 13, అభ్యంతరాల పరిశీలన సెప్టెంబరు 17. పోలింగు అక్టోబరు 6, ఓట్ల లెక్కింపు అక్టోబరు 7.

నరసాపురం: ఈ పురపాలకసంఘ ఎన్నికలు కూడా పై కార్యక్రమం ప్రకారమే జరుగుతవి.

నర్సారావుపేట పురపాలక సంఘ ఎన్నికలు

24 గురి నామినేషన్ల ఉపసంహారం

ఈ పురపాలక సంఘానికి వచ్చే నెల 5 తేదీన జరుగు ఎన్నికలలో పాల్గొనుటకు 88 గురు నామినేషన్లు దాఖలు చేశారు. వారిలో 24 గురు ఉపసంహరించుకొన్నారు. మిగిలిన 59 మందిలో కమ్యూనిస్టులు, యితర పార్టీలకు చెందిన వారి ... ఉన్నారు.

విజయనగరం పురపాలక సంఘ ఎన్నికలు

32 స్థానాలకూ 97 నామినేషన్లు — పోటీలేకుండా ఒకరి ఎన్నిక

విజయనగరం, ఆగస్టు 28: విజయనగరం పురపాలక సంఘానికి జరుగనున్న ఎన్నికలకు 32 స్థానాలకూ మొత్తం 97 నామినేషన్లు దాఖలు చేయబడ్డాయి. అందులో 12 మంది నామినేషన్లు ఉపసంహరించుకున్నారు. నామినేషన్లు దాఖలు చేసిన స్థానిక సోషలిస్టు పార్టీ కార్యదర్శి, కె. నారాయణరావుగారు ఏకపక్షమరణానికి లోనవుట వలన ఆ వార్డు ఎన్నికల తేదీలు తిరిగి ప్రకటించవలసివుంది. పురపాలక సంఘానికి ... [illegible] ... పోటీ చేస్తున్నారు. 20వ వార్డు నుంచి పోటీ చేస్తున్న శ్రీకరు మణ్ణె సత్యనారాయణగారికి పోటీ లేదు. మిగతా 31 స్థానాలకూ పోటీ తీవ్రంగా నే వుంది. వరుసగా ఓటింగుపై జరుగనున్న ఈ ఎన్నికలలో రకరకాలవారు ఉత్సాహంగా పోటీ చేస్తున్నారు.

విజయనగరం వాణిజ్య మండలికి స్థానిక పురపాలక సంఘంలో ప్రాతినిధ్యం నిరాకరించబడిందని, మద్రాసు ప్రభుత్వాన్ని కోరుతూ, వాణిజ్యమండలి వారు యీ 27వ తేదీన ... [illegible] ... సమావేశమై తీర్మానించారు. (స్వ. వి)

తెనాలి పురపాలక సంఘ నివేదిక

తెనాలి, ఆగస్టు 29: ఈ పురపాలక సంఘ కమీషనర్ ఎ. నాగరత్నం గారిచే ప్రతిపాదింపబడిన 1951-52 సంవత్సర పరిపాలనా నివేదికను, యిటీవలి సమావేశంలో పురపాలక సంఘంవారు ఆమోదించారు. ఈ నివేదికలోని ముఖ్యాంశాలు.

రోడ్డుపనులు: ఈ సంవత్సరంలో ప్రారంభింపబడిన సిమెంటు కాంక్రీటు రోడ్లు పూర్తికాగా మరికొన్ని రోడ్లు కూడా సిమెంటు కాంక్రీటు చేయబడినవి; ... [illegible] ... మొత్తం కొలత 2,08,600/-ల అంచనాతో సిమెంటు కాంక్రీటుపని కంట్రాక్టర్లకు యివ్వబడింది. రోడ్లు మరమ్మత్తులకు కావలసిన రోడ్డురోలరు ... రు. 44,000 ల ఖరీదుకలవి కొనబడినవి.

ప్రాథమికవిద్య: ప్రాథమిక విద్యా విధానంలో ... పిల్లల సంఖ్యలోను ... అభివృద్ధి కనబడెను. గత సంవత్సరం బడి యీడుగలిగి చదువుచున్న పిల్లల సంఖ్య 5430. ఈ సంవత్సరం సంఖ్య 7867. ... [illegible] ... 855 నుంచి యీ సంవత్సరం 1126 కు పెరిగినది. ...

ఆరోగ్యశాఖ: ... [illegible] ... మునిసిపల్ మంత్రసానుల నిర్వహించిన కాన్పులసంఖ్య గత సంవత్సరం 529 నుంచి యీ సంవత్సరం 677 కు హెచ్చు కాబడినది.

జననమరణాలు: ప్రతి 10,000 జనములకు గతసంవత్సరం 141.7 మంది అయితే ... 110.9 మాత్రమే మరణించారు. ... [illegible]

భారత పారిశ్రామికాభివృద్ధి

ప్రభుత్వానికి శ్రీరామ్ గారి సూచనలు

న్యూఢిల్లీ, ఆగస్టు 30: "భారత ... యొక్క భావిస్థితి ... దృష్టిలో వుంచుకొని విదేశీ మూలధనం పెట్టుబడి పరిమితం చేయాలి. ... [illegible] ... మాత్రమే ... పెట్టుబడి పెట్టడానికి అంగీకరించాలి. ఇదివరకే భారతీయులు ప్రారంభించిన పరిశ్రమలలో విదేశీయులకు ... అని పరిశ్రమలకు ... కలిగించేవం ... శ్రీరామ్ గారు సంఘ ... సభలో ఉపన్యసిస్తూ ప్రకటించారు.

పరిశ్రమలకు ... ఇలా అన్నారు: "పన్నులు ... ప్రభుత్వం అవలంబిస్తున్న ... ఎక్కువ కాలంవరకు పరిశ్రమలకు ... యివ్వాలి. దేశీయులను ... పరిశ్రమలకు బాగా రక్షణ యివ్వడం అవసరం. భారత పరిశ్రమలను విస్తరించాలి. భారత ... ప్రపంచ ... [illegible] ... పారిశ్రామిక పద్ధతులను తెలుసుకోవాలి ..."

ఉస్మానియా విశ్వవిద్యాలయం

ఉపసంఘ సిఫార్సులు

హైదరాబాదు, ఆగస్టు 30: భాషల విషయమై విశ్వవిద్యాలయంవారి విద్యావిషయిక ... ఉస్మానియా విశ్వవిద్యాలయం ... ఉపసంఘం తన సిఫార్సులను పంపిచేసింది. సిఫార్సుల లో ముఖ్యమైనవి:

ప్రతి శాఖలోనూ విద్యా బోధన హిందీ ద్వారానూ, సంస్థానంలోని ప్రాంతీయ భాషలద్వారానూ యివ్వడమే విశ్వవిద్యాలయ లక్ష్యమై వుండాలి. అప్పుడు, పైస్థాయి డిగ్రీ పరీక్షలలో యింగ్లీషు నిర్బంధంగా ఉండకూడదు. ఈబోధనాభాషల లో ఏయే కళాశాలకు అనుకూలమైనదో, ఎంతెంతకాలంలో ఈబోధనాభాషలను అమలు ... నిర్ణయించే అధికారం విశ్వవిద్యాలయం కౌన్సిలుకుంటుంది. అది నిర్ణయమయేంతవరకూ వృత్తి విద్యలకు ఇంగ్లీషును, పై మెట్రిక్ తరగతులకు ఇంగ్లీషు హిందీల లో ఏదో ఒక దానిని బోధనాభాషగా చెయ్యాలి.

ఈబోధనాభాష విషయంలో విశ్వవిద్యాలయం ఒక్కటే నిర్ణయించేటందుకు విశ్వవిద్యాలయ కౌన్సిలు, సెనేటు, అకడెమిక్ కౌన్సిలులనుంచి యెన్నుకోబడిన సభ్యులతో ఒక సంఘం నియమించాలని కూడా సిఫార్సు చేయబడింది.

మైసూరు శాసనసభ

బెంగుళూరు, ఆగస్టు 30: మైసూరు శాసనసభ అక్టోబరు చివరి వారంలో బెంగుళూరులో సమావేశమవుతుందని ... [illegible]

... లో ఎక్కడా అయినను ... జన సమావేశం ... ఏ అంశాలపై ... నుంచి నిషేధాజ్ఞ అమలులో పెట్టినట్లు నేడు అధికారికంగా తెలిసింది.

మిల్లు కార్మికుల మహాసభ ప్రధాన కార్యదర్శి ఎన్. ఎల్. కులకర్ణి గారిని ... డిటెన్షన్ చట్టం ప్రకారం పోలీసులు డిటెన్షనులో పెట్టారు.

ఉద్యోగం నుంచి తొలగింపబడిన ఒక పనివానిని తిరిగి పనిలో పెట్టుకొమ్మని కోరుతూ మిల్లుకార్మికులు ఈ 26వ తేదీనుంచి సమ్మె చేస్తున్నారు.

హైదరాబాదు జిల్లా కాంగ్రెసు అలక

హైదరాబాదు, ఆగస్టు 28: మొన్న స్వాతంత్ర్య దినోత్సవం నాడు జరిగిన విశేషోత్సవాలకు తమ్మేవరినీ ప్రాత్తిగా పిలవక అవమానించి ... నిరసన తెల్పుటకై ... ప్రభుత్వంవారి ... సమావేశాల లోనూ ... పాల్గొనరాదని గత వారం ... జరిగిన ఒక సమావేశంలో హైదరాబాదు జిల్లా కాంగ్రెసు సంఘంవారు తీర్మానించారు. ఈ తీర్మానం ప్రతులను వారు ... పోలీసు ... లక్నోలోని రాష్ట్రకాంగ్రెసు సంఘంవారికీ ... పంపించారు.

గాంగాసభలో పదమరోత్సాహ

హైదరాబాదు, ఆగస్టు ...: ... గాంగాసభలో ... ఒకపనిలో ... 13 ... వున్న ... వట్టి, ... ప్రమాదంలో 20 మంది ప్రయాణీకులు మునిగిపోయి యుంటారని అనుమానంగా ... [illegible]

ప్రధాని నెహ్రూకు అబ్దుల్లా ఆతిథ్యం

శ్రీనగర్, ఆగస్టు 28: ... ప్రధాని నెహ్రూకు ఇవాళ సాయంత్రం విందు చేసి గౌరవించారు. ... [illegible]

రెచ్చిపోయిన మూకపై పోలీసు కాల్పులు

కొలంబో, ఆగస్టు 28: ... దినం ... కాల్పులు జరిపినట్లు ఇవాళ ఇక్కడ వార్తలు వచ్చాయి. ఈ కాల్పులలో ఒకడు గాయపడ్డాడు.

గత శనివారం నాడు ... ఒకరిపై ఒక ముస్లిము ... ఈ సంఘటన ... [illegible] ... తెలిపింది.

... [illegible] ... పరిశ్రమ ... భారత ప్రభుత్వం ... 10 ఏండ్ల వరకు ... 1972 ... 4 కోట్ల 45 లక్షల రూపాయలు ... 2 కోట్ల 38 లక్షల రూపాయలు ... 100 కి 6 ... 14 కోట్ల 8 లక్షల రూపాయలు ... 8 లక్షల 25 వేల రూపాయలు ... [illegible]

కాంగ్రెసు సభ్యులను చేర్చే గడువు పొడిగింపు

హైదరాబాద్ కు ప్రత్యేక సదుపాయం

సికింద్రాబాదు, ఆగస్టు 30: ఇంతలో జరుగనున్న ఉప ఎన్నికల కారణంగా కాంగ్రెసు ప్రాథమికసభ్యులను చేర్చుటకు కాంగ్రెసు అధ్యక్షుడు నెహ్రూ హైదరాబాదు ప్రదేశ కాంగ్రెసుకు మరికొంత వ్యవధి యిచ్చారు. వ్యవస్థాపన ఎన్నికలలో మరేమీ మార్పు ఉండదని ఆయన అన్నారు.

ఈ క్రొత్త నిర్ణయం ప్రకారం కాంగ్రెసు సభ్యులను చేర్చుటానికి ఆఖరు తేదీ సెప్టెంబరు 15; ఇదివరకు అనుకున్నట్లు ఆగస్టు 31 కాదు.

యం. యల్. ఏ. లకు ఫైళ్లు చూపబనిలేదు

అధికారులకు హైదరాబాదు ప్రభుత్వ ఆదేశం

హైదరాబాదు, ఆగస్టు 30: తనిఖీ చేయడానికి చట్టరీత్యా అధికారం పొందివుంటేతప్ప యం. యల్. ఏ. లకు ఆఫీసు ఫైళ్ళు చూపవలసిన బాధ్యత మీకు లేదనీ, అలా ఎన్నడూ చూపకూడదని హైదరాబాదు ప్రభుత్వం వివిధశాఖల కార్యదర్శులకూ, జిల్లాకలెక్టర్లకూ, యితర అధికారులకూ ఆదేశించింది.

[illegible] ... జిల్లా ... యం. యల్. ఏ. ... అధికారులు ... ప్రభుత్వం ... ఒక సర్క్యులరులో స్పష్టంగా తెలియజేసింది.

ఫ్యాక్టరీ నిర్వహణలో కార్మికులకు భాగం

ఆగిపోనుండిన కార్ఖానాకు పునః ప్రాణం

హైదరాబాదు, ఆగస్టు 30: రమారమి 70 మంది పనివారికి జీవనాధారమైనట్టి ఇనుము ఉక్కు ఫ్యాక్టరీ నష్టాలనుంచి మూతపడడానికి ఉండింది గాని యిప్పుడు కార్మిక మంత్రి వల్లూరి బసవరాజుగారి సలహా ప్రకారం ఆది యజమానులూ కార్మికుల సమిష్టి ... యథాప్రకారం పనిచేస్తున్నది. ప్రభుత్వంవారి మార్గదర్శిత్వంతో యజమానులూ కార్మికులూ కలిసి నడిపే ఫ్యాక్టరీ సంస్థానంలోకల్లా ఇదే మొట్టమొదటిది.

పరిశ్రమ రక్షణకున్నూ, విరుద్యోగ అభివృద్ధినివారణకున్నూ సహకార కృషిని ప్రోత్సహించడం ప్రభుత్వం వారి విధానమై యున్నదని కార్మిక మంత్రి రాజుగారు పత్రికా ప్రతినిధులతో అన్నారు. ఫ్యాక్టరీని సహకారపద్ధతిని నడిపించుకోవడానికి ఈ నిర్ణయం యజమానులు, కార్మికులూ, కార్మికమంత్రి, గ్రామ పునర్నిర్మాణ మంత్రి, లేబరు కమిషనరు సభలో ... జరిగింది.

కార్మికులందరూ ఒక సహకార సంఘంగా ఏర్పడి, నెలనెలకూ తమ తమ జీతాలలో నూటికి 10 చొప్పున 20 నెలలపాటు ... ఫ్యాక్టరీ నిర్వహణ ... పెట్టుబడిగా 15 వేల రూ. లు ... యజమానులు 30 వేలు పెట్టుబడి పెట్టేటట్లూ ... ఒప్పందం చేసుకొన్నారు.

ఈ కార్మికుల సహకార సంఘం పారిశ్రామిక సహకార సంఘాల ... అనుబంధంగా చేయబడుతుంది. యజమానుల తరఫున ఒకరూ, పనివారి తరఫున ఒకరూ, ... తరఫున ఒకరూ ముగ్గురు కార్యనిర్వాహకవర్గంగా ఏర్పడి ఫ్యాక్టరీ నిర్వహణ జరిపిస్తారు.

ఖమ్మంమెట్టు విజ్ఞాన నికేతనం

ఖమ్మంమెట్టు, ఆగస్టు 28: స్థానిక విజ్ఞాన నికేతన గ్రంథాలయ పాలకసంఘం నిన్న సాయంత్రం ... అధ్యక్షతన సమావేశమయింది. ఆంధ్రదేశ గ్రంథాలయోద్యమ నాయకులు ... రామచంద్రశాస్త్రి, ఖమ్మం ప్రముఖులు, ... గారల మరణాలకు గాఢ సంతాపం వెల్లడించారు. సెప్టెంబరు 15, 16, 17 తేదీలలో గ్రంథాలయ వార్షికోత్సవాలు జరుపుటకు నిశ్చయించారు. ... [illegible]

ఉత్తమవిలేఖరి సంపాదకునికి బహుమానం

బెంగుళూరు, ఆగస్టు 30: మైసూరు ముఖ్య మంత్రి, కె. హనుమంతయ్య గారు, సంస్థానం లోకల్లా ఉత్తమ సంపాదకునికి, ఉత్తమ విలేఖరికి, పారితోషికం ... అని ... [illegible]

మద్రాసు కార్పొరేషన్ నోటీసు

కార్పొరేషన్ కమీషనర్ ... [illegible] ... తే 1-10-52 ది ... 6 నెలల కాలమునకు సప్లయి చేయుటకు తే 9-9-52 ది మ॥ 3 గంటల వరకు మద్రాసు కార్పొరేషన్ కమిషనరుగారు, రిప్పన్ బిల్డింగ్సులోని తమ ఆఫీసులో సీలు వేసిన టెండర్లను దాఖలు చేసికొనెదరు. టెండరు వివరములు, షరతులుగల ఫారములు మద్రాసు కార్పొరేషన్ ... ఒక్కొక్కటి రు. 8/- వంతున చెల్లించి పొందవచ్చును. ప్రతి టెండరు వెంట, టెండరు ఫారములో నియమించిన ... సొమ్ము కార్పొరేషన్ ఖజానాలో చెల్లించిన రశీదును జతపర్చి పంపవలెను.

సీలు వేసిన తెల్లకాగితాలో పొందిక్కి పంపవలెను.

రిప్పన్ బిల్డింగ్సు, తేది. 29-8-1952 } సి. నరసింహం, కమిషనరు.

దక్షిణ రైల్వే

స్టోర్సు శాఖ

వేలపు అమ్మకము

దిగువ ... 1952 సెప్టెంబరు 12 తేది శుక్రవారము ఉ॥ 10-30 గంటలకు పెరంబూరు, ... బహిరంగ వేలములో ... విక్రయించబడును. ... కంట్రోలర్ ఆఫ్ స్టోర్సు, దక్షిణ రైల్వే, పెరంబూరు, మద్రాసు 23, వారి ఆఫీసునుండి ... నోటీసులు పంపబడును.

1. 154 టన్నుల ... కట్టె కొయ్య ...
2. 341 టన్నుల ... కొయ్య ...

... [illegible]
కంట్రోలర్ ఆఫ్ స్టోర్సు.